# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు



కోనరావుపేట: చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొలనూర్ యువకులు



వేములవాడ: చల్మెడకు మద్దతు తెలుపుతున్న గౌడ సంఘం నాయకులు

- **వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు**
- **బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కొలనూరు యువకులు**

కోనరావుపేట, నవంబర్ 23: బీఆర్ఎస్‌తో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు తెలిపారు. గురువారం కొలనూర్ గ్రామానికి చెందిన 20 మంది యువకులు బీఎస్పీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరగా చల్మెడ లక్ష్మీనరసింహారావు వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపునకు కార్యదీక్షులై ముందుకు కదలాలని సూచించారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఇక్కడ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

### చల్మెడకే గౌడ సంఘం మద్దతు

వేములవాడ, నవంబర్ 23: వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు గౌడ సంఘం పట్టణ నాయకులు మద్దతు తెలిపారు. గురువారం చల్మెడ నివాసంలో నేరెళ్ల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే రాజన్న ఆలయ రెండో కల్యాణకట్ట నాయీ బ్రాహ్మణులు 75మంది చల్మెడను కలిసి మద్దతు తెలిపారు. ఇక్కడ గౌడ సంఘం నాయకులు నేరెళ్ల నారాయణగౌడ్, గజ్జల శ్రీనివాస్ గౌడ్, రమేశ్‌గౌడ్, గట్టయ్య దేవయ్య, రవి, శ్రీనివాస్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, గోవింద్ శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, ముంజ మహేశ్, నవీన్, మనీ పహిల్వాన్ తదితరులు ఉన్నారు.

# ఆగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయాలి

- **జడ్పీ చైర్‌పర్సన్ అరుణ**
- **చల్మెడకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం**





కోనరావుపేట: శివంగాళ పల్లిలో చల్మెడకు మద్దతుగా ఓటును అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నేతలు, మామిడిపల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న నేతలు

కోనరావుపేట, నవంబర్ 23: ఓటర్లు ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేయాలని జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ సూచించారు. వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా గురువారం శివంగాళపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ చేయడంతో పాటు చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ శివంగాళ ఎల్లయ్య, ఎంపీటీసీ నరసింహాచారి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మామిడిపల్లి లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.

### తిమ్మాపూర్‌లో ఇంటింటా ప్రచారం

చందుర్తి, నవంబర్ 23: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు గురువారం తిమ్మాపూర్‌లో గ్రామాధ్యక్షుడు కాపిళ్ల శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గమనించి ఓటు వేయాలని కోరారు. సకల వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసిందని ఓటర్లకు వివరించారు. ఇక్కడ నాయకులు మొగిలి రాజు, ఎడ్ల కుషాలు, గాలిపెల్లి శ్రీకాంత్, శావణ్, నరేష్, ముద్దసాని వెంకటేశ్, బొర్రి గణేశ్, ఆవునూరి అశోక్ ఉన్నారు.



చందుర్తి: చల్మెడకు మద్దతు గా ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

### కారు గుర్తుకు ఓటు వేయండి

కథలాపూర్, నవంబర్ 23: భూషణరావుపేట గ్రామంలో చల్మెడ కూతురు నివేదిత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లోని కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అడగాలన్నారు. కేసీఆర్ మూడో సారి సీఎం కావాలంటే అందరూ కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లోక భువనేశ్వరి, శశిధర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు పుర్కుటపు సంతోష్‌రెడ్డి, తీట్ల శంకర్, కొత్తపెల్లి శ్రీనివాస్, బొప్పారాతి రామకృష్ణ, బద్దం మహేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, కృష్ణారెడ్డి, గోపి, రాజేశ్ పాల్గొన్నారు.

### కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

మేడిపల్లి, నవంబర్ 23 : మేడిపల్లి మండల కేంద్రంతోపాటు వల్లంపల్లి, దమ్మన్నపేట, కాచారం, భీమారం మండల కేంద్రంతోపాటు మండలంలోని వెంకట్రావుపేట, మన్నెగూడెం, రాగోజీపేట తదితర గ్రామాల్లో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు వెల్మ సమత, నవీన్‌రెడ్డి, కాచర్ల సురేశ్, చెక్కపెల్లి అరుణ, రఘు, బాలసాని లహరిక, మారుతీగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, నాయిని లావణ్య, రవిగౌడ్, ఆదె రాజన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, మాజీ సర్పంచులు బొంగోని రాజాగౌడ్, అంగడి ఆనంద్‌కుమార్, గౌరి భూమయ్య పాల్గొన్నారు.



కథలాపూర్ : భూషణరావుపేటలో వస్త్ర దుకాణంలో కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న చల్మెడ కూతురు నివేదిత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



మేడిపల్లి: బస్సులో ప్రచారం చేస్తున్న జగిత్యాల జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు

## ఇంటి వద్దనే ఓటింగ్



కొలనూర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న దివ్యాంగుడు

కోనరావుపేట, నవంబర్ 23: కొలనూర్‌లో గురువారం ఇంటి వద్దనే పోలింగ్ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఇంటి వద్దనే ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అధికారులు ఇంటికి చేరుకుని పోలింగ్ నిర్వహించగా దివ్యాంగుడు ఓటును వినియోగించుకున్నాడు. ఇంటి వద్ద ఓటు వేయడం సంతోషంగా ఉందని దివ్యాంగుడు, అతడి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## రాజన్నను దర్శించుకున్న ఎన్నికల పరిశీలకుడు




ఎన్నికల పరిశీలకుడికి ప్రసాదాన్ని అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు

వేములవాడ టౌన్, నవంబర్ 23 : వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని గురువారం కరీంనగర్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుడు ప్రసన్న దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నాగిరెడ్డిమండపంలో ఆశీర్వచనం చేయగా, ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ఆలయ పర్యవేక్షకుడు అల్లి శంకర్, ఇన్‌స్పెక్టర్ సంకేపల్లి పవన్‌కుమార్ ఉన్నారు.

## మతతత్వ బీజేపీని ఓడించండి

వేములవాడ, నవంబర్ 23: ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మతతత్వ బీజేపీ చిత్తుగా ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం వేములవాడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలను మోసం చేసే విధంగా ఉందన్నారు. మతం, కులం పేరుతో అధికారంలోకి రావాలని చూస్తున్న పార్టీకి వేములవాడ నియోజకవర్గ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, ఎర్రవెల్లి నాగరాజు, ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, ఒగ్గు గణేశ్ ఉన్నారు.

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

చందుర్తి, నవంబర్ 23: కుటుబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపల్లికి చెందిన బైరి బాబు(50) అనారోగ్యంతో పాటు కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య లత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## నాలుగు రోజుల వ్యవధిలో తండ్రీకొడుకుల మృతి

వీర్నపల్లి, నవంబర్23: నాలుగు రోజుల వ్యవధిలో తండ్రీ కొడుకులు మృతిచెందిన ఘటన భూక్యాతండాలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు .. గ్రామానికి చెందిన భూక్యా శంకర్(52) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రెండేళ్ల కిందట తన కుమారుడు లింగం అనారోగ్యబారిన పడగా రూ.8లక్షలు అప్పు చేసి చికిత్స చేయించాడు. అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడలేదు. అప్పులు ఇచ్చిన వారు వేధించడంతో మనస్తాపం చెంది ఈ నెల 20న ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి మరణించడంతో అనారోగ్యంతో బాధ పడుతున్న లింగం(36) మానసికవేదనకు గురై గురువారం మృతి చెందాడు. నాలుగు రోజుల వ్యవధిలో తండ్రీకొడుకులు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు, తండావాసులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య కవిత, కూతురు అశ్విత, కుమారుడు వంశీ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని అదుకోవాలని సర్పంచ్ గుగులోత్ భారతి కోరారు.